PRGI NO: APTEL/26/A1204

కింగ్
డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 72 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు బుధవారం 17 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## స్వదేశీ కామికాజీ డ్రోన్ల తయారీకి ఐఏఎఫ్ శ్రీకారం

స్వదేశీ కామికాజీ డ్రోన్ల తయారీ ప్రాజెక్టును ప్రారంభించిన వాయుసేన
భారత కంపెనీలతో కలిసి ఈ డ్రోన్ల రూపకల్పన, అభివృద్ధి
కోయంబత్తూరులోని సూలూరు ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఈ ప్రాజెక్టుకు కేంద్రం
ఆత్మనిర్భరత, మేధో సంపత్తి హక్కులే లక్ష్యంగా కొత్త విధానం
సుదూర లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యంతో డ్రోన్ల తయారీ

రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించే దిశగా భారత వాయుసేన (ఐఏఎఫ్) మరో కీలక అడుగు వేసింది. దేశీయ పరిజ్ఞానంతో సుదూర లక్ష్యాలను ఛేదించగల 'కామికాజీ' డ్రోన్ల (లోయిటరింగ్ మ్యూనిషన్స్) తయారీ కోసం ఒక ప్రత్యేక ప్రాజెక్టును ప్రారంభించింది. ఎంపిక చేసిన స్వదేశీ సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు వాయుసేన ప్రకటించింది.

# సెమీకండక్టర్ల తయారీకి ఏపీనే బెస్ట్ డెస్టినేషన్

**సీఎం చంద్రబాబు**
**30 రోజుల్లో ఏపీకి వచ్చి చూడాలంటూ పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం**
**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధాన్యమిస్తున్నామన్న చంద్రబాబు**
**రాయలసీమలో త్వరలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటు**
**సింగపూర్‌లోని సెమీకాన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి**



2

సింగపూర్

## ఓటర్ల జాబితా సవరణపై ఏపీ సీఈఓ వివేక్ యాదవ్ కీలక ప్రకటన

ఏపీలో ప్రారంభమైన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ
ఏ ఒక్క ఓటరును ఏకపక్షంగా తొలగించబోమని స్పష్టం చేసిన సీఈఓ
జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా వెల్లడి
సందేహాల నివృత్తికి 'కాల్ యువర్ బీఎల్ఓ' యాప్ సదుపాయం
రాష్ట్రం బయట ఉన్నవారు ఆన్‌లైన్‌లో ఫారాలు సమర్పించే అవకాశం

అమరావతి



2

## హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!

భాగ్యనగరంలో ఓ రోడ్డుకు ట్రంప్ పేరు
జూన్ 23న అధికారిక ప్రారంభోత్సవం
సీఎం రేవంత్, అమెరికా రాయబారి హాజరు
ఐటీ బంధాన్ని బలోపేతం చేసేందుకేనన్న ప్రభుత్వం
బీజేపీ తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్



2

## చీపురు పట్టిన కేంద్రమంత్రి.. అమరావతి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్న ప్రహ్లాద్ జోషి

విజయవాడలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రహ్లాద్ జోషి
అమరావతికి ప్రత్యేక రైల్వే లైన్, రోడ్డు కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడి
దేశంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ 8 రెట్లు పెరిగిందన్న కేంద్ర మంత్రి

విజయవాడ



విజయవాడ వన్‌టౌన్‌లోని వాజ్‌పేయి పార్క్‌లో నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొన్నారు.

2

## జనసేన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్

పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పవన్ కీలక నిర్ణయం
14 మంది సభ్యులతో 'జాయినింగ్స్ కమిటీ' ఏర్పాటు
విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించడమే లక్ష్యం

మంగళగిరి

జనసేన పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించే దిశగా కీలక ప్రకటన చేశారు. 14 మంది సభ్యులతో కూడిన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేస్తూ అధికారిక ప్రకటన విడుదల

2



## అమరావతి నిర్మాణమే లక్ష్యం.. సింగపూర్ పర్యటనలో రెండో రోజు సీఎం చంద్రబాబు బిజీబిజీ

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా పలు సంస్థల ప్రతినిధులతో భేటీలు
అమరావతి నిర్మాణ ప్రణాళికపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
సింగపూర్ ఉప ప్రధాని, మంత్రులతో సమావేశం కానున్న సీఎం
వరల్డ్ సిటీస్ సదస్సులో పాల్గొని ప్రసంగించనున్న చంద్రబాబు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన రెండో రోజు బిజీగా గడుపుతున్నారు. ఇవాళ ఆయన పలు కీలక కార్యక్రమాలు, ఉన్నతస్థాయి సమావేశాల్లో పాల్గొంటున్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ సిటీస్' సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా నగరాల అభివృద్ధి, ఆధునిక ప్రణాళికలపై ఈ సదస్సులో చర్చిస్తారు.



అలాగే, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో జరిగే పార్టనర్‌షిప్ సమ్మిట్–2026 బిజినెస్ రోడ్ షోకు కూడా ముఖ్యమంత్రి హాజరవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి, పారిశ్రామికవేత్తలను ఆకర్షించడం ఈ రోడ్ షో ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ఆయన వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంపై చర్చిస్తారు. ముఖ్యంగా ఆసియా–పసిఫిక్ సెమికాన్ ఎకోసిస్టమ్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

2

# జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..

విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష
వచ్చే నెలలో 'తల్లికి వందనం' పథకం అమలుకు చర్యలు
ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశం
జూన్ 29న షైనింగ్ స్టార్స్, జులైలో మెగా పీటీఎం నిర్వహణకు నిర్ణయం
వివిధ 'సెట్'లను సకాలంలో నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖకు సూచన
ఏపీకి ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

అమరావతి

రాష్ట్ర విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యాశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించే 'తల్లికి వందనం' పథకాన్ని జులై మూడో వారంలో అమలు చేసేందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు.

ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. 'తల్లికి వందనం' పథకం

2



# సెమీకండక్టర్ల తయారీకి ఏపీనే బెస్ట్ డెస్టినేషన్

సెమీకండక్టర్ల తయారీకి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను స్వయంగా పరిశీలించేందుకు 30 రోజుల్లోగా ఏపీకి రావాలని సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. సింగపూర్‌లో మంగళవారం జరిగిన 'సెమీకాన్ ఎకోసిస్టమ్' రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు భారత్ అత్యంత సురక్షితమైన దేశమని, అందులో ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన రాష్ట్రమని చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే విధానాన్ని అనుసరిస్తోందని, పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. సెమీకండక్టర్ల తయారీకి ఏపీలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రాయలసీమలో ఒక సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటవుతుందని వెల్లడించారు. కేవలం సెమీకండక్టర్లే కాకుండా డిఫెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఫైటర్ జెట్‌ల తయారీ, ఆటోమొబైల్ రంగాలకు కూడా రాయలసీమ కేంద్రంగా మారే అవకాశాలున్నాయని వివరించారు. ఈ ప్రాంతాన్ని ఒక సమగ్ర పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గ్లోబల్ ఫౌండ్రీస్, ఎన్ఎక్స్‌పీ, ఏఎస్ఎంపీటీ, ఒన్ సిస్టమ్ టెక్నాలజీస్, టెక్సెండ్ ఫోటోమాస్క్, ఆక్వాటెక్ వంటి పలు అంతర్జాతీయ సెమీకండక్టర్ తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వ విధానాలపై వారు ఆసక్తి చూపినట్లు సమాచారం.

# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!

భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' (ఱశీఅఎశ్రీ.ు ్టతీబఎజూ ాజవఅబవ)గా నామకరణం చేయనున్నారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ప్రస్తుత 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'ను ఈ పేరుతో మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. జూన్ 23న ఈ రోడ్డును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్నారు.

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4)కి ముందే జరగనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు భారతదేశంలో అమెరికా రాయబారి (ఖ.ూ. ాంఎఎబంయిఎంశీతీ) సెర్గియో గోర్, పలువురు ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ఐటీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఐటీ రంగానికి, ఆర్థిక వృద్ధికి అమెరికా అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, అలాగే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆలోచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

గ్లోబల్ సిటీగా మార్చే వ్యూహం.. రేగిన రాజకీయ సెగ

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల హబ్‌గా మార్చడంలో భాగంగా కీలక రహదారులకు గ్లోబల్ బ్రాండ్లు, ప్రముఖుల పేర్లు పెట్టే బృహత్తర ప్రాజెక్టులో ఇది భాగం. ఇటీవల రావిర్యాల ఇంటర్‌ఛేంజ్‌కు పారిశ్రామిక దిగ్గజం 'రతన్ టాటా' పేరు పెట్టిన ప్రభుత్వం.. రాబోయే రోజుల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లను కూడా కొన్ని జంక్షన్లకు పెట్టాలని భావిస్తోంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కంటే ముందే అంతర్జాతీయ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.

ఈ నిర్ణయంపై రాష్ట్రంలో రాజకీయ రగడ మొదలైంది. రోడ్ల పేర్ల మార్పుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను తప్పుబడుతోంది. అయినప్పటికీ, ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా హైదరాబాద్ ప్రొఫైల్ మరింత పెరుగుతుందని, ఐటీ రంగంలోని లక్షలాది మంది యువ నిపుణులకు అమెరికా కంపెనీలతో మరిన్ని కొత్త అవకాశాలు దక్కుతాయని మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చీపురు పట్టిన కేంద్రమంత్రి.. అమరావతి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్న ప్రహ్లాద్ జోషి

స్వయంగా చీపురు పట్టి పార్క్ పరిసరాలను శుభ్రం చేసిన ఆయన.. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరిలతో కలిసి మొక్కలు నాటారు. అక్కడి వాకర్స్‌తో 'చాయ్ పే చర్చ' జరిపి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించారు.

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం, అభివృద్ధికి కేంద్రం సంపూర్ణంగా కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఇప్పటికే రూ. 15,000 కోట్లు కేటాయించామని, హడ్కో (నఖణజూ) ద్వారా మరో రూ. 11,000 కోట్లు అందించామని వెల్లడించారు. అమరావతికి ప్రత్యేక రైల్వే లైన్‌తో పాటు అత్యుత్తమ రోడ్డు కనెక్టివిటీని పెంచుతున్నట్లు చెప్పారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ ఏకంగా 8 రెట్లు పెరిగిందని గుర్తుచేశారు.

# అమరావతి నిర్మాణమే లక్ష్యం.. సింగపూర్ పర్యటనలో రెండో రోజు సీఎం చంద్రబాబు బిజీబిజీ

రాజధాని అమరావతి అభివృద్ధి ప్రణాళికపై ఈ పర్యటనలో ప్రత్యేకంగా దృష్టి సారించారు. అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో సీఆర్‌డీఏ అధికారులు సమావేశమై భూ వినియోగం, నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. సీఎం చంద్రబాబు సైతం సుర్బానా జురాంగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, నిపుణులతో భేటీ అయి పట్టణాభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా చర్చించనున్నారు.

మధ్యాహ్నం సింగపూర్ ప్రభుత్వ పెద్దలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. సింగపూర్ ఉప ప్రధాని, వాణిజ్య-పరిశ్రమల శాఖ మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి గాన్ సియో హువాంగ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులతో ఆయన భేటీ అవుతారు. ఈ సమావేశాల్లో అమరావతి నిర్మాణానికి సహకారం, రాష్ట్రంలో పెట్టుబడులు వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే 'సీబీఎన్ఏ361' ప్రారంభోత్సవ కార్యక్రమంలోనూ ఆయన పాల్గొంటారు. ఈ కీలక సమావేశాలన్నీ ముగించుకుని ముఖ్యమంత్రి ఇవాళ రాత్రికే సింగపూర్ నుంచి తిరుగు ప్రయాణమై స్వదేశానికి చేరుకుంటారు.

# ఓటర్ల జాబితా సవరణపై ఏపీ సీఈఓ వివేక్ యాదవ్ కీలక ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వివేక్ యాదవ్ కీలక స్పష్టత ఇచ్చారు. ఓటర్ల జాబితా నుంచి ఏ ఒక్కరి పేరును ఏకపక్షంగా తొలగించబోమని, ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ క్షేత్రస్థాయి కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని వెల్లడించారు.

మొదటి రోజు రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) 4,12,384 ఫారాలను పంపిణీ చేసినట్లు వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్లు తమకు అందించిన ఫారాల్లోని వివరాలను సరిచూసుకుని, ఫొటో మరియు సంతకాన్ని జత చేసి త్వరితగతిన తిరిగి అందజేయాలని కోరారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో నివసిస్తున్న వారు లిలివఎఅవ్.వఎఱ.ఐశీఙ.ఱఅలిలి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని సూచించారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని, ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

ఓటర్లకు ఏవైనా సందేహాలుంటే ఈసీఐ నెట్ యాప్‌లోని 'కాల్ యువర్ బీఎల్ఓ' ఫీచర్‌ను ఉపయోగించుకోవచ్చని, దీనిపై 48 గంటల్లోగా బీఎల్ఓ స్పందిస్తారని సీఈఓ తెలిపారు. జులై 14 వరకు ప్రతి ఇంటిని బీఎల్ఓలు కనీసం మూడుసార్లు సందర్శిస్తారని, ఒకవేళ ఓటర్లు అందుబాటులో లేకపోతే వారి కుటుంబ సభ్యులు లేదా బంధువులు కూడా ఫారాలను అందించవచ్చని వివరించారు. కేవలం డూప్లికేట్ ఓట్లను మాత్రమే క్షుణ్ణమైన విచారణ తర్వాత తొలగిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి తొలగింపులు ఉండవని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

జులై 1, 2026ను అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని ఈ సవరణ ప్రక్రియను చేపట్టినట్లు వివేక్ యాదవ్ పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా వలసలు, మరణాలు మరియు నకిలీ నమోదుల కారణంగా ఓటర్ల జాబితాలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ భారీ కసరత్తులో భాగంగా రాష్ట్రంలోని నాలుగు కోట్లకు పైగా ఉన్న ఓటర్ల వివరాలను సుమారు 46,397 మంది బీఎల్ఓలు, ఇతర అధికారులు నవీకరించనున్నారు.

# జనసేన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్

చేశారు. ఈ కమిటీలో జనసేన ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలకు స్థానం కల్పించారు. ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, పంతం నానాజీ, ఎంపీ లింగమనేని రమేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇతర సభ్యులుగా పార్టీ సీనియర్ నేతలు కొటికలపూడి చినబాబు, డా. హరిప్రసాద్, డా. పెదపూడి విజయ్ కుమార్, కొరికాన రవికుమార్, వంపూరు గంగులయ్య, టి.సి. వరుణ్, ఆరణి మదన్‌లను నియమించారు.

పవన్ తన ఢిల్లీ పర్యటన ముగిసిన అనంతరం ఈ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, చేరికల విధానాలు, విధివిధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్‌లోని చేరికలను పర్యవేక్షిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, ఏపీ తరహాలోనే త్వరలో తెలంగాణలో కూడా ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసేందుకు జనసేన సన్నాహాలు చేస్తోంది.

# జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..

అమలుపై ప్రధానంగా చర్చించారు. తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందని, జులై మూడో వారంలో పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు జూన్ 29న 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు జులై మూడో వారంలో 'మెగా పీటీఎం' నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపైనా చర్చించారు.

పాఠశాల విద్యపై సమీక్ష అనంతరం, ఉన్నత విద్యారంగంపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్వహించే ఎప్‌సెట్, పాలిసెట్, ఆర్‌సెట్ వంటి 12 రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకూడదని గట్టిగా ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత గడువులోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాతీయ స్థాయి పరీక్షలు, పొరుగు రాష్ట్రాల సెట్ల తేదీలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ఖరారు చేయాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని 254 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1.88 లక్షల ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి ఎప్‌సెట్ నోటిఫికేషన్ సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్ల పెంపును పరిశీలించాలని, ముఖ్యంగా డిమాండ్ ఉన్న మెకానికల్, సివిల్ బ్రాంచ్ లపై దృష్టి పెట్టాలని సూచించారు.

రాష్ట్రానికి ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచాలని మంత్రి ఆకాంక్షించారు. థాపర్ ఇనిస్టిట్యూట్, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, మెల్ బోర్న్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు చూపుతున్న ఆసక్తిపై చర్చించారు. ముఖ్యంగా, జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని లోకేష్ ఆదేశించారు.

ఇదే సమయంలో, రాష్ట్రంలో ఎన్‌సీసీ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక 'ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్'ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఏపీ యువతకు సైనిక శిక్షణలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఉన్నతవిద్యా కమిషనర్ నారాయణ్ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ దాడి వెనుక ఆరెస్సెస్: సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సంచలన ఆరోపణ

నీట్ పేపర్ లీక్ వివాదం నుంచి దృష్టి మరల్చేందుకే ఈ దాడి జరిగిందని వ్యాఖ్య

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్

దాడికి భయపడేది లేదని, గాంధీ, అంబేడ్కర్‌ల మార్గంలో తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టీకరణ

దాడి ఘటనలో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, జైపూర్‌లో తనపై జరిగిన దాడి వెనుక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) హస్తం ఉందని కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. నీట్ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ దాడికి పాల్పడ్డారని, విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు.

మంగళవారం నాగ్‌పూర్‌లో దీప్కే మాట్లాడుతూ.. ఇటువంటి దాడులకు తాము భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తామంతా గాంధీ, అంబేడ్కర్‌ల ఆశయాల బాటలో నడిచే సత్యాగ్రహులమని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన తేల్చిచెప్పారు.

# ట్రెడ్‌మిల్‌ను రివర్స్‌లో వాడేస్తున్న బుట్టబొమ్మ!



ట్రెడ్‌మిల్‌పై రివర్స్‌లో నడుస్తూ కనిపించిన పూజా హెగ్డే
తన వర్కౌట్ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన నటి
ఫిట్‌నెస్ కోసం నిరంతరం కష్టపడతానంటున్న బుట్టబొమ్మ
ఇటీవలే 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' చిత్రంతో పలకరించిన పూజా

నటి పూజా హెగ్డే తన ఫిట్‌నెస్‌కు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కెమెరా ముందు పర్ఫెక్ట్ ఫిజిక్‌తో కనిపించడానికి ఆమె కఠినమైన నియమాలు పాటిస్తుంటుంది. జిమ్‌లో చెమటలు చిందించడం నుంచి ఆహార నియమాల వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. ఈ క్రమంలో, తరచూ తన వర్కౌట్ వీడియోలతో అభిమానులను, ఫిట్‌నెస్ ప్రియులను ఉత్తేజపరుస్తుంటుంది. తాజాగా మంగళవారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో మరో వర్కౌట్ వీడియోను పంచుకుంది.

ఈ వీడియోలో పూజా హెగ్డే ట్రెడ్‌మిల్‌పై స్టైల్‌గా వెనక్కి నడుస్తూ కనిపించింది. తన ఫోన్‌తో తానే వీడియో తీసుకుంటూ ఈ విన్యాసం చేసింది. ఆరెంజ్ కలర్ క్రాప్ టాప్, దానికి సరిపోయే షార్ట్స్ ధరించి వర్కౌట్ సెషన్‌లో పాల్గొంది. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన పోస్టులు చేయడం పూజాకు కొత్తేమీ కాదు. తరచుగా తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి సంబంధించిన విషయాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటుంది.

ఇక సినిమాల విషయానికొస్తే, పూజా హెగ్డే ఇటీవల "హై జవానీ తో ఇష్క్ హోనా హై" అనే రొమాంటిక్ కామెడీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. డేవిడ్ ధావన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్‌లతో కలిసి ఆమె నటించింది. జూన్ 5న విడుదలైన ఈ సినిమాలో మౌనీ రాయ్, చంకీ పాండే, మనీష్ పాల్, జిమ్మీ షెర్గిల్ వంటి ప్రముఖ నటులు కూడా ఉన్నారు. టిప్స్ బ్యానర్‌పై రమేష్ తౌరానీ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# గూటుపల్లి భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వివరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ,(కింగ్ )

రాష్ట్రంలో రెవెన్యూ సంబంధిత అంశాల పరిష్కారం, ప్రస్తుత సీజనల్ పరిస్థితుల నిర్వహణ, వ్యవసాయం మరియు అనుబంధ శాఖల సంసిద్ధతతో పాటు నీట్ (చీజుజు) పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు.హొ మంగళవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీఎస్‌సీఎల్‌ఏ, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,హొజాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం గూటుపల్లి గ్రామానికి సంబంధించిన భూముల సమస్యను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. గూటుపల్లి గ్రామంలోని భూములన్నీ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో 'వక్ఫ్ బోర్డు భూములు' మరియు 'ఎండోమెంట్ భూములు'గా నమోదై ఉండటంతో గ్రామ ప్రజలు వివిధ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామం మొత్తం ఈ విధంగా నమోదుకావడం వల్ల భూ లావాదేవీలు, హక్కుల నిర్ధారణ తదితర అంశాల్లో సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సంబంధిత రికార్డులను పరిశీలించి, అవసరమైన సవరణలు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గూటుపల్లి గ్రామ భూముల అంశాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ అంశాల పురోగతి, భూ సంబంధిత సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.హొవర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖల సంసిద్ధతను పరిశీలించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే నీట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హై డెన్సిటీ ప్లాంటేషన్‌తో పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలి

## ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను మోడల్ గ్రీన్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల ,(కింగ్ )

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో హై డెన్సిటీ ప్లాంటేషన్‌ను విస్తృతంగా చేపట్టి పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డీఈఓ జనార్ధన్ రెడ్డి, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులు శర్వానన్ సుబ్రమణ్యం, జయసూర్య, ఆశ్రిత, అంకిత కుమారి, రాజశేఖర్, శరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు మరియు వసతి గృహాల ప్రాంగణాల్లో హై డెన్సిటీ ప్లాంటేషన్ ద్వారా పర్యావరణహిత వాతావరణాన్ని సృష్టించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఒక పాఠశాలను ఎంపిక చేసి సోక్ పిట్స్, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, సోలార్ సదుపాయాలు తదితర అంశాలను సమగ్రంగా ఏర్పాటు చేసి దానిని ఆదర్శ గ్రీన్ మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.



అదేవిధంగా రాతినేలలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా హై డెన్సిటీ ప్లాంటేషన్ విజయవంతంగా అమలు చేయడానికి అనువైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అందుకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులను కోరారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధి శర్వానన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, వర్షాకాలంలో లభించే నీటిని సమర్ధవంతంగా నిల్వ చేసుకోవడం అత్యంత అవసరమన్నారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, వర్షపు నీటి నిర్వహణ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అమలు చేయడం ద్వారా జిల్లాలో పచ్చదనం గణనీయంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.

# జూన్ 17న టెక్కే మార్కెట్ యార్డులో ఘనంగా "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం

నంద్యాల ,(కింగ్ )

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమానికి సంబంధించి మంగళవారం నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డులో ఏర్పాట్లను మంత్రి, కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రధాన వేదిక, ఎగ్జిబిషన్ స్టాళ్లు, పార్కింగ్ ప్రదేశాలు, పందిళ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సదుపాయాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు చేరవేసే వేదికగా ఈ కార్యక్రమం నిలవనున్నందున అన్ని ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని సూచించారు. కార్యక్రమానికి సుమారు ఐదు వేల మంది ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న శాఖల స్టాళ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావాన్ని, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను స్పష్టంగా ప్రతిబింబించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 19 శాఖలు తమ తమ విభాగాల సేవలు, విజయాలు, వినూత్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీరాజ్, ఆర్టీసీ, డీఆర్‌డీఏ, వ్యవసాయ, మెప్మా, పశుసంవర్ధక, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, పర్యాటక, ఆర్‌డబ్ల్యూఎస్, శానిటేషన్, పోలీసు, మత్స్యశాఖలతో పాటు ఇతర విభాగాలు కూడా తమ శాఖల పనితీరును ప్రజలకు చేరవేసేలా ఆకర్షణీయమైన స్టాళ్లను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కార్యక్రమ స్థలాన్ని సందర్శించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో రెండేళ్లలోనే ప్రపంచ చరిత్ర

## ప్రతి కుటుంబం అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం.

ప్రజా సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధితో..

ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిన కూటమి ప్రభుత్వం..ముఖ్యమంత్రి

గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని తిప్పి కొడదాం..

కూటమి ప్రభుత్వ విజయాల్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియ జెద్దాం..

### స్వర్ణాంధ్ర విజన్ 2047తో దేశంలో అగ్రస్థానంలో ఆంధ్ర ప్రదేశ్

### తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

( పెమ్మా మల్లికార్జున)నిఘా సూర్య బ్యూరో చీఫ్,(కింగ్ )

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించి సుపరిపాలన కోసం బాటలు వేస్తూ రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గత రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ప్రధాన స్తంభాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెల్లుతున్నారని ప్రముఖ వ్యాపార దిగ్గజం డాలర్స్ గ్రూప్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా ప్రతి కుటుంబ జీవన ప్రమాణాల మెరుగుదల, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువత భవిష్యత్‌కు బలమైన పునాది వేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గారు పనిచేస్తున్నారని తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

సంక్షేమ పథకాలతో కోట్లాది కుటుంబాలకు నేరుగా లబ్ధి..

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అమలు చేసిన పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరాయని తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందజేశారు.

స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించగా ఇప్పటివరకు 71 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి. దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత ప్రయాణంతో 32 లక్షల ప్రయాణాలు జరిగాయి.దీపం 2 పథకం కింద ఇప్పటివరకు 4.26 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి 9.71 కోట్ల భోజనాలు అందించారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు మూడు విడతల్లో జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకం కింద రూ.65 వేల కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశారు. మత్స్యకార సేవలో కింద 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు అందించారు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున సాయం అందిస్తూ 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ చేశారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పి 4 కార్యక్రమం ద్వారా 2 లక్షల కుటుంబాలకు చేయూత అందించారు. 5.5 లక్షల ఇళ్లు పంపిణీ చేసి, మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు ప్రాధాన్యం..

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక దృష్టి పెట్టారు అని అన్నారు. సంక్షేమానికి రూ.3,670 కోట్లు కేటాయించారు. 8,427 మంది పాస్టర్లకు గౌరవ వేతనాల కోసం రూ.51 కోట్లు విడుదల చేశారు. ఇమాములు, మౌజన్లకు ఏడాదికి రూ.90 కోట్ల సాయం అందిస్తున్నారు. చేనేత రంగానికి ఉచిత విద్యుత్ అమలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 20 లక్షల ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టారు. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించారు అని తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.

యువత,ఉపాధి, ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి..

రాష్ట్ర భవిష్యత్‌కు యువతే శక్తి అనే ఆలోచనతో యువ కిషోరం టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గొప్ప నిర్ణయాలు తీసుకుని చరిత్ర సృష్టించారని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 16,941 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించారు. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించారు. అన్ని విభాగాల్లో కలిపి 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేలకుపైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆరోపించారు.



మౌలిక వసతులు, పెట్టుబడులతో వేగవంతమైన అభివృద్ధి..

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మౌలిక వసతుల రంగంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు.

20,060 కి.మీ పాత్ హోల్ ఫ్రీ రోడ్లు పూర్తి చేశారు.రూ.2,500 కోట్లతో రహదారి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అమరావతిని భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేస్తున్నారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. 175 నియోజకవర్గాల్లో ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు లక్ష్యంగా చర్యలు చేపట్టారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో 90 గిగావాట్ల సామర్థ్య ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయి. ఇవి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనా దక్షత కు నిదర్శనం అని టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

వ్యవసాయం, నీటి నిర్వహణ, గ్రామీణాభివృద్ధి..

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో చెల్లింపులు అమలు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.24 వేల కోట్ల వ్యయం చేశారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా వంటి కీలక ప్రాజెక్టుల్లో పురోగతి సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా కాలువల ఆధునీకరణ, పూడికతీత, నీటి వనరుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

గొడ్డలి పోటు,వెన్నుపోటు పేటెంట్ సైకోదే - 85% హామీలు ఎగనామం పెట్టిన జగన్..

మద్య నిషేదం హామీకి వెన్నుపోటు పొడిచి విషపూరిత మద్యంతో రూ.3,500 కోట్లు మద్యంలో లూటీ చేసి తాడేపల్లి ప్యాలెస్కు తరలించారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి వెన్నుపోటు పొడిచి 9 సార్లు ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారాలు ప్రజలపై మోపాడు. మెగా డీఎస్సీ, జనవరిలో జాబ్ క్యాలెండర్ హామీకి వెన్నుపోటు నిర్వీర్యం. గంజాయి, డ్రగ్స్ యువత ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి హామీ పై మాట తప్పి ఒక్కరికే ఇచ్చి తల్లుల్ని మోసం చేశారు. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి, నాన్న బుడ్డీలో మద్యం రేట్లు పెంచి ఐదేళ్లల్లో రూ.3 లక్షలు ఒక్కో మందు బాబు కుటుంబం నుంచి లాక్కున్నారు. ఇలా నవరత్నాల్ని నవ మోసాలు చేశారు. జీఓ 117 తెచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నివాస ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్ని మూసివేసి, 5 లక్షల మంది పేద విద్యార్థుల్ని విద్యకు దూరం చేశారు. జీఓ 117ను లోకేష్ రద్దు చేశారు. అన్న క్యాంటీన్లు తెస్తానన్న హామీకి వెన్నుపోటు పొడిచి ఉన్న అన్న క్యాంటీన్లు రద్దు చేశారు. అంగన్ వాడీ - ఆశాలకు తెలంగాణ కన్నా రూ.1000 అదనపు జీతం హామీపై మాట తప్పారు. 20 లక్షల గృహాలు ఇస్తానన్న హామీకి వెన్నుపోటు, సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు లూటీ. సాగునీటి ప్రాజెక్టులన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్న హామీపై మాట తప్పి, ఇసుక మాఫీయాకు అన్నమయ్య డ్యాము గల్లంతు చేసి 39 మంది ప్రాణాలు పోగొట్టారు.ఇలా ఆనవరత్నాలు, మేనిఫెస్టో, పాదయాత్ర హామీల్లో 85 శాతం ఎగనామం పెట్టారు.

2014-19 మధ్య చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి రద్దు చేశారు. విదేశీ విద్య రద్దు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 100కు పైగా పథకాలను రద్దు చేశారు. ఇలా బీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించాడు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షలాది ఎకరాల భూముల కబ్జాకు కుట్ర చేశారు. ఆశా అమరావతి, పోలవరం డయాఫ్రం వాల్, ప్రార్థనాలయాల్ని, పౌరుల ఆస్తుల్ని ధ్వంసం చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం తెచ్చారు.

చివరకు తండ్రి ఆస్తిలో చెల్లికి సగభాగం ఇవ్వాలన్న మహిళా ఆస్తి హక్కు చట్టానికి వెన్నుపోటు. తన అవలక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం జగన్ నైజం. గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని తిప్పి కొడదాం... కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేద్దాం. స్వర్ణాంధ్ర విజన్ 2047తో దేశంలో అగ్రస్థానంలో నిలుద్దాం. ప్రజల నమ్మకమే ప్రభుత్వానికి బలం శ్రీ సారామ రక్ష అని సంక్షేమం ▪ అభివృద్ధి ▪ పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముందుకు తీసుకెళ్లు తున్నారని తిరుపతి తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డికిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముందుకు సాగుతున్నాయని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. ప్రతి పథకం వెనుక ఒక కుటుంబం ఆశడ ప్రతి నిర్ణయం వెనుక ప్రజా ప్రయోజనండ ప్రతి విజయం వెనుక రాష్ట్ర ప్రజల విశ్వాసం ఉందని అదే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనా దక్షత కు నిదర్శనం అని టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026లో ఓటర్ల జాబితా సవరణను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

## నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

## తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఐ ఎ ఎస్






తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=)-2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులతో కలిసి మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్నికల విభాగ అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం సంబంధిత అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని బూత్‌లలో మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వెనుకబడిన అధికారులు వెంటనే పనితీరు మెరుగుపరచుకోవాలని ఆదేశించారు.

ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలో పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అర్హత లేని పేర్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్, ఇంటింటి సర్వే, డేటా నవీకరణ తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన మరియు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సమీక్షా సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో తిరుపతి, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు రామ్మోహన్, దేవేంద్రరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, ఎన్నికల విభాగ అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

## వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్

తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )

మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలి

జిల్లాస్థాయి మాతృ మరియు శిశు మరణాల సమీక్ష సమావేశము జరిగింది

మంగళవారం న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ గారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిమాతృ మరియు శిశు మరణాల సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. సదరు మీటింగులో జిల్లావ్యాప్తంగా మే నెలలో జరిగిన ఒక మాతృ మరణము,ఏడు శిశు మరణములపై సమీక్ష నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు మాతాశిశు మరణములు జరిగిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులనుండి మరియు చికిత్స అందించిన ఆసుపత్రుల డాక్టర్ల నుండి కారణాలు అడిగి తెలుసుకున్నారు.. . తదుపరి డి ఎం హెచ్ ఓ గారు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వారికి అందించిన సేవలను గురించి సమీక్షించారు. డిఎంహెచ్వో గారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భవతులు, బాలింతలు,చిన్నపిల్లలను క్రమం తప్పకుండా సందర్శించి వారికి అన్ని రకాల ఆరోగ్య సేవలు, సూచనలు, సలహాలు సకాలంలో అందించి మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలని ఆదేశించినారు. సదర్ మీటింగు నకు డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి, డీ సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనందమూర్తి,గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, రుయా హాస్పిటల్ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల పీడియేట్రీషియన్లు, గైనకాలజిస్ట్ డాక్టర్లు, కమిటీ సభ్యులు,డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, పెళ్లకూరు, దామినేడు, ముక్కవారిపల్లి, ఓబుల వారిపల్లి, ఎంపేడు, చిన్నపాండూరు, కుప్పంబదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.







# కారు ఢీకొని యువకుడికి గాయాలు

రామసముద్రం ,(కింగ్ )

రామసముద్రం మండలం యంబాడి మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గాయపడ్డాడు. గాయపడిన శ్రీకాంత్ వివరాల మేరకు, ఎంబాడి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు శ్రీకాంత్ (27) తన ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళుతుండగా ఎదురుగా వేగంగా వస్తున్న కారు ఢీకొని వలన తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అతడిని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యులు శ్రీకాంత్‌కు చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## తిరుపతి జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, ,(కింగ్ )





రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి ఎస్టేట్ అధికారి, ఎస్ ఈ ఇరిగేషన్ ,ఆర్ అండ్ బి ఎస్ ఈ,రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, ఏపీఐఐసీ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వి సి ఐ సి రోడ్డు, ఏ పి ఐ ఐ సి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కొణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వడమాల పేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, చైతన్య, శివప్రసాద్, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, స్టార్టప్‌ల సంస్థలు డిజిటల్ మార్కెటింగ్ లో సరికొత్త అవకాశాలు పొందే విధంగా సాంకేతికత పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి

నరసాపురం: ,(కింగ్ )



నర్సాపురంలోని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు కల్చరల్ సెంటర్ లో మంగళవారం భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎంఎస్ ఎంఈ టీమ్ సంయుక్తంగా మహిళలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల గ్రూపుల వారికి ప్రత్యేకంగా ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులు తయారుచేసిన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో ఆన్లైన్ ద్వారా విక్రయిస్తే తక్కువ పెట్టుబడిలతో ఎక్కువ లాభాలు వస్తాయని అన్నారు. దళారీల ప్రమేయం లేకుండా జరిగే వ్యాపారంలో లాభాలతో పాటు మోసాలకు తావు ఉండదని అన్నారు. ఆధునిక రంగంలో ప్రజల అభిరుచులకు అనుగుణంగా వస్తువులను తయారు చేస్తే త్వరగా ఉత్పత్తులు అమ్మకాలు జరుగుతాయని అన్నారు. ఉత్పత్తుల తయారీలో సాంకేతికతను వినియోగించి తయారు చేస్తే మరింత మన్నికగా, ఆకర్షణీయంగా వస్తువులు తయారవుతాయని అన్నారు. తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్లైన్లో ప్రచారం చేసుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా ఉత్పత్తుల నాణ్యత పెంపు, మార్కెట్ విస్తరణ, ఉపాధి అవకాశాల సృష్టి సాధ్యమవుతుందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో సమయం, వనరుల వృథాను తగ్గించి తక్కువ వ్యయంతో ఎక్కువ నాణ్యత గల ఉత్పత్తులను తయారు చేస్తే అధిక లాభలు వస్తాయని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించడం ద్వారా పరిశ్రమలు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోగలవని అన్నారు. మహిళలు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల గ్రూపులు, యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వనరులను విద్యుత్, ముడి సరుకు, కార్మిక ఖర్చులను తగ్గించి ఉత్పత్తి చేయడం వలన అధిక లాభలు వస్తాయని అన్నారు. పెద్ద కంపెనీలకే పరిమితమైన ఇ-కామర్స్ రంగాన్ని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఓఎన్డిసి ఒక విప్లవాత్మకమైన వేదిక అన్నారు. దీని ద్వారా చిన్న వ్యాపారులకు సైతం పెద్ద ఇ-కామర్స్ సంస్థలతో సమానంగా డిజిటల్ మార్కెట్‌లో పోటీ పడే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. చిన్న వ్యాపారులు రిజిస్ట్రేషన్ విధానం నిపుణులచే పూర్తి అవగాహన కల్పిస్తారన్నారు. దళారీల ప్రమేయం లేకుండా, తక్కువ ఖర్చుతో దేశవ్యాప్తంగా వినియోగదారులకు తమ ఉత్పత్తులను నేరుగా ఆన్లైన్ ద్వారా ఎలా విక్రయించాలో వివరిస్తుందన్నారు. డిజిటలైజేషన్ కోసం ఎం ఎస్ ఎం ఈ., ఎన్ ఎస్ ఐ సి., అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీలు, మార్కెటింగ్ సపోర్ట్, లోన్ పథకాలు వంటి విషయాలపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాలు మరియు స్టార్టప్‌ల సంస్థలను డిజిటల్ రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యాపారాన్ని విస్తరించుకోవాలనుకునే ప్రతి ఒక్క వ్యాపారవేత్త, స్టార్టప్ నిర్వాహకులు ఈ సదస్సులో పాల్గొని అవగాహన పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ వి.సురేష్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఇండస్ట్రియల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీపతి, యు బి ఐ రీజినల్ డైరెక్టర్ వీరభద్రరావు, ఈపీ సిహెచ్ డైరెక్టర్ కె.తులసీరామ్, షేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సుధీర్ కుమార్, హ్యాండ్లూమ్స్ ఏడి అపర్ణ లక్ష్మి, ఎమ్.ఎస్.ఎం.ఇ మంత్రిత్వ శాఖ అధికారులు, ఎన్.ఎస్.ఐ.సి ప్రతినిధులు, ఓ ఎన్ డి సి నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి వ్యహారాలు, రీసర్వే, రెవిన్యూ అంశాలపై వచ్చే అర్జీలు పిజిఆర్ఎస్ లో అత్యంత పారదర్సకంగా పరిష్కరమార్గాలపై దృష్టి సారించాలి.

## ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావం, కరువు ప్రభావం తగ్గించడానికి సహజ వ్యవసాయం, బహుళ పంటల సాగు, చెట్ల పెంపకం మరియు నీటి సంరక్షణ వంటి వాటిపైచర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్.

ఎఅమలాపురం, ,(కింగ్ )

భూమి వ్యహారాలు, రీసర్వే, రెవిన్యూ అంశాలపై వచ్చే అర్జీదారుల ఆర్జీలు పూర్తి పారాదర్శకంగా పరిష్కరమార్గాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు.ఎమంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 22-ఏ భూములు, రీ-సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, అటవీ భూములు, గృహవసతి, సీజనల్ కండిషన్స్ వంటి వాటిపై తదితర అంశాల పురోగతిపై జిల్లాల వారీగా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు.ఎవీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఆధునిక సాంకేతికత వినియోగంతో భూ సరిహద్దులు పక్కాగా ఉండేలా అత్యాధునిక రోవర్లను వినియోగించాలన్నారు. రానున్న జనవరి నాటికి జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను సంపూర్ణంగా ముగించి, రైతులకు సురక్షితమైన కొత్త పాస్ పుస్తకాలను అందించాలన్నారు.

జిల్లాలో వర్షధార, కాలువలు, భూగర్భ జలాలు మరియు చెరువుల ఆధారంగా సాగు ప్రాంతాలను వివిధ ప్రమాణాల ఆధారంగా విశ్లేషించి ప్రమాద స్థాయిని నిర్ధారించే విధంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఎల్-నినో ప్రభావానికి సంబంధించి వ్యవసాయ రంగాల ప్రమాద స్థితిపై మరియు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షాలో జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ తెలిపారు గత పదేళ్లలో కరువు పరిస్థితులు, పొడి కాలాల సంఖ్య, రానున్న వర్షాకాల అంచనాలు, భూగర్భ జలాల స్థాయిలు మరియు చెరువుల నింపుదల సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రమాద అంచనా రూపొందించినట్లు తెలిపారు.

ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టి రైతులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు నీటి వనరుల సమర్థ వినియోగానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా నిరంతర పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు వెల్లడించారు

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి, డిఆర్ఓ వి .సుబ్బారావు, ఆర్డీవోలు జి .మమ్మీ, జీ.వి.వి సత్యనారాయణ, ఏ.సరళావతి ఎస్ డి సి డి. అచ్చుత కుమారి జిల్లా అటవీ శాఖ అధికారి ఎం. వి.ప్రసాద రావు, సర్వేన ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. కే.ప్రభాకర్, అగ్రికల్చర్ ఏ డి ఎం. రామారావు =ఔా ాజు ాూఞా రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ధరలకు వ్యతిరేకంగా ఆక్వా రైతులు భారీ ర్యాలీ..మెడకు ఉరితాడు వేసుకొని వినూత్న రీతిలో నిరసన ..

ఉండి,,(కింగ్ )




ఆక్వా రైతులకు మేత తయారీ కంపెనీలతో ధరల పెంపుపై ఒకపక్క చర్చలు జరుగుతుండగా రాత్రికి రాత్రి ఏకపక్షంగా మేత కంపెనీలు ఫీడ్ ధరలను పెంచడం దుర్మార్గమని ఆక్వా రైతు సంఘం రాష్ట్ర నాయకులు పూసపాటి వెంకటరామరాజు అన్నారు. మంగళవారం ఆక్వా ఫీడ్ ధరల పెంపుకు వ్యతిరేకంగా ఉండి మెయిన్ సెంటర్ లో ఆక్వా రైతులు మెడకు ఉరి తాళ్లు వేసుకొని వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఉండి మెయిన్ సెంటర్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ఆక్వా రైతుల ఐక్యత వర్ధిల్లాలి పెంచిన ఫీడ్ ధరలను వెంటనే తగ్గించాలంటూ నినాదాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ స్మైలీ కి వినతిపత్రం అందజేశారు అనంతరం పూసపాటి వెంకట్రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం లేదా సోమవారం 3000 కారులతో చలో అమరావతి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఆక్వా రైతు ముదునూరి కృష్ణంరాజు మాట్లాడుతూ పురిటి నొప్పులకు తట్టుకోలేక తల్లి బిడ్డను కనడం మానేస్తే సృష్టి ఆగిపోతుందని అదేవిధంగా నష్టాలను తట్టుకోలేక ఆక్వా రైతు సాగు మానేస్తే ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా ప్రభుత్వానికి వచ్చే విదేశీ మారకద్రవ్యం పడిపోతుందని కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి ఆక్వారైతుల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. ఏఎంసి వైస్ చైర్మన్, జనసేన మండల అధ్యక్షులు యడవిల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం ఎమ్మెల్యేలను గెలిపించి రైతులంతా కృషి చేశారని అటువంటి వారిని విస్మరిస్తే ప్రభుత్వానికి మనుగడ ఉండదని వెంటనే స్పందించి ఆక్వా రైతులను ఆదుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ఆక్వారైతులు పివిఆర్కె ఆంజనేయరాజు, కందుల బలరాం, మంతెన సాయి లచ్చిరాజు, రుద్రరాజు సూర్యనారాయణ రాజు, గోనబోయిన వీర్రాజు, ధనికొండ శ్రీనివాస్, మాదిరెడ్డి సత్య సూర్యనారాయణ, గలావల్లి ధనుంజయ, శివ నాగరాజు తదితర రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ కీర్తి చేకూరిఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతం

## 473 మందికి ఇంటర్వ్యూలు.. 217 మంది ఎంపిక

### జిల్లా ఉపాధికల్పన & నైపుణ్యాభివృద్ధి అధికారి సిహెచ్ శిరీష

రాజమహేంద్రవరం ,(కింగ్ )

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో ప్రముఖ 10 సంస్థలు పాల్గొనగా, వివిధ ఉద్యోగాల కోసం 473 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారనీ జిల్లా ఉపాధికల్పన & నైపుణ్యాభివృద్ధి అధికారి సిహెచ్ శిరీష తెలిపారు.

వీరిలో 217 మంది అభ్యర్థులు తదుపరి ఎంపిక ప్రక్రియకు అర్హత సాధించినట్లు జిల్లా ఉపాధి అధికారి సి.హెచ్. శిరీష తెలిపారు. జాబ్ మేళా ద్వారా పలువురు యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని ఆమె పేర్కొన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో జాబ్ మేళాల చరిత్రలో అత్యధిక వేతనంతో ఉద్యోగం సాధించిన లీలా లావణ్య

వార్షిక వేతనం రూ.6 లక్షలకు ఎంపికైన లీలా లావణ్య: తూర్పు గోదావరి జిల్లాలో వివిధ సందర్భాల్లో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల్లో, ఐటీఐలో మెకానికల్



ఇంజినీరింగ్ పూర్తి చేసిన కొప్పిశెట్టి లీలా లావణ్య అత్యధిక వేతనంతో ఉద్యోగం సాధించిన అభ్యర్థిగా నిలిచినట్లు జిల్లా ఉపాధి అధికారి సి.హెచ్. శిరీష తెలిపారు. ఐటీఐలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన కొప్పిశెట్టి లీలా లావణ్య మెసర్స్. పాటిల్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌లో నెలకు రూ.50 వేల వేతనంతో ఉద్యోగానికి ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా లావణ్య తండ్రి గోవిందరావు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రతిష్ఠాత్మక సంస్థలను జాబ్ మేళాలకు ఆహ్వానించడం అభినందనీయమని అన్నారు. తమ కుమార్తె కు వార్షిక వేతనం కింద రూ.6 లక్షల ప్యాకేజీ అందించాడానికి కంపెనీ ముందుకు రావడం జరిగిందనీ తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ డీపీటీవో వి.ఎస్.ఎన్.మూర్తి, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి.సునీల్‌కుమార్, సీడాప్ జేడీఎం కిరణ్, ఎ.డి.నాక్ జె.రాజు, యంగ్ ప్రొఫెషనల్ సి.హెచ్. రాజ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పావని ప్రియ, కంపెనీ ప్రతినిధులు, పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# బయాలజీ విద్యార్థిని,విద్యార్థులకు సువర్ణావకాశం..

### మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బి.టెక్ బయోఇన్ఫర్మాటిక్స్ ప్రవేశాలు..

### యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ డి ప్రదీప్ కుమార్ వెల్లడి..

మదనపల్లి ,(కింగ్ )



మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ పూర్తి చేసిన బయాలజీ అయిన బై.పీ.సి/ఎం బై.పీ.సి/పి సి ఎం బి, ఎం.పీ.సి విద్యార్థిని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బి.టెక్ బయోఇన్ఫర్మాటిక్స్ కోర్సులో ప్రవేశాలను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ అన్నారు. ప్రస్తుతం జీవశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, డేటా అనలిటిక్స్ రంగాల సమ్మేళనంగా అభివృద్ధి చెందుతున్న బయో ఇన్ఫర్మాటిక్స్ కోర్సుకు దేశ విదేశాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులు జీనోమిక్స్, బయోటెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, ఔషధ పరిశోధనలు, కృత్రిమ మేధస్సు ఆధారిత జీవశాస్త్ర అనువర్తనాలు వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలను సంపాదించవచ్చున్నారు. అదేవిధంగా బీసీఏ (బాచిలర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ) బీబీఏ (బాచిలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ) కోర్సులలో కూడా ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు విశ్వవిద్యాలయ ప్రవేశాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని లేదా 73308 03555, 73308 52555 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# తిరుపతి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లాలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు అందేల

### సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలి : తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

### నిర్వహణకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

తిరుపతి, ,(కింగ్ )

ఈ నెల 28,29,30 వ తేదీలలో జరగబోవు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ తో కలిసి జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.







ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పోలియో బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవగాహన కార్యక్రమాలు, వ్యాక్సిన్ నిల్వలు, రవాణా ఏర్పాట్లు, పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో మరియు పర్యాటక ప్రదేశాలలో పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా మిస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అలాంటి వారిపై దృష్టి సారించి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలియో బూత్‌లతో పాటు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక మొబైల్ వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ద్వారా అర్హులైన చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, పోలియో చుక్కల కార్యక్రమం 100 శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు .

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 1937 పల్స్ పోలియో కేంద్రాలు, 84 మొబైల్ కేంద్రాలు, 57 ట్రాన్సిట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 2,59,843 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రదేశాలైన గుడారాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు వంటి చోట్ల మొబైల్ సిబ్బంది పర్యటించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శాంతకుమారి, డి సి హెచ్ఎస్ ఆనందమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్, ఐసిడిఎస్ పిడి వసంతబాయి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మున్సిపల్ ఆఫీసర్లు, డి ఆర్ డి ఏ అధికారులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ గారు వివిధ శాఖల అధికారులతో కలిసి పల్స్ పోలియో బ్యానర్లు మరియు పోస్టర్లను ఆవిష్కరించారు..

# డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు అధినేత అరుదైన గౌరవం

## జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీలో డా. పసుపులేటి హరిప్రసాద్‌కు కీలక బాధ్యతలు

### డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు అభినందనల వెల్లువ

### అధినేత ఆశయాలకు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన చేస్తున్న జన సేనాని

### కొణిదెల కుటుంబానికి అత్యంత ఆత్మీయుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

తిరుపతి జిల్లా బ్యూరో చీఫ్ ,(కింగ్ )

జనసేన పార్టీ కోసం అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తూ జన సైనికులకు వీర మహిళలకు అండగా నిలిచి పిలిస్తే పలికే నాయకుడు అందరివాడు యువతకు ఆదర్శ ప్రాయుడ్ డు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. కొణిదెల కుటుంబానికి అత్యంత ఆత్మీయుడు గా నిలిచి చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ నుంచి పవన్ కళ్యాణ్ గారి జనసేన పార్టీకి అన్నీ తానై నిలిచారు. అధినేత ఆదేశాలను శిరసా వహిస్తూ పనిచేస్తున్న నిస్వార్థ సేవకుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. వారి సేవలను గుర్తించిన అధినేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారికి అరుదైన గౌరవం ప్రసాదించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారికి అభినందనలు వెల్లువ కురిపించారు . ప్రశంసల వర్షం కురిపించారు. జనసేన పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 మంది సభ్యులతో








కూడిన ప్రత్యేక జాయినింగ్స్ కమిటీని ప్రకటించారు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, విద్యావంతులు, సామాజికవేత్తలు, యువత, వివిధ రంగాల ప్రముఖులు జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో, వారి చేరికలను సమన్వయం చేసి పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ఈ కమిటీ నిర్వహించనుంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారు, ఎమ్మెల్యేలు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్, శ్రీ పంతం నానాజీ, ఎంపీ శ్రీ లింగమనేని రమేష్, మాజీ మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీ కిలారి రోశయ్య, శ్రీ సామినేని ఉదయభాను, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొటికలపూడి చినబాబు, డా. పెదపూడి విజయ్ కుమార్, శ్రీ కొరికాన రవికుమార్, శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీ టి.సి. వరుణ్, శ్రీ ఆరణి మదన్ సభ్యులుగా నియమితులయ్యారు.

డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారికి పార్టీ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల రాష్ట్ర, జిల్లా, నగర కార్యవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన సిద్ధాంతాల ప్రచారం, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో డా. హరిప్రసాద్ గారు విశేష కృషి చేశారని నాయకులు కొనియాడారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను పార్టీలోకి ఆహ్వానించడంలో డా. హరిప్రసాద్ గారి అనుభవం, నాయకత్వం కీలకంగా మారుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, నగర కార్యవర్గ నాయకులు, జనసేన పార్టీ శ్రేణులు డా. పసుపులేటి హరిప్రసాద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

“జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి, పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి పార్టీని వాడవాడలా విస్తరింప జేయడానికి కృషి చేస్తానని జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యులు, శ్రీ సంతాన సంపద వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వ్యవస్థాపకుడు, బోత్ హాస్పిటల్స్ చైర్మెన్ , ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. కొణిదెల కుటుంబానికి ఆత్మీయుడు పార్టీ కోసం ప్రగతి కోసం నమ్ముకొన్న ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న జన సేనాని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు జనసేన పార్టీ కుటుంబ సభ్యులు, టిడిపి, బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు అభిమానులు అభినందనలు తెలిపారు. వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుతూ వారికి శ్రీవారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి అని కోరుతున్నట్లు తెలిపారు.

# హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన..

## మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మహిళలకు క్షమాపణ చెప్పాలి..



### మదనపల్లి నియోజకవర్గ టిడిపి యువనేత నాగూర్ వలి డిమాండ్..

మదనపల్లి ,(కింగ్ )

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు,మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మహిళలకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీను) డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయురాలిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన అనిత నేడు రాష్ట్ర హోంమంత్రిగా ఎదిగారంటే ఆమె పట్టుదలను గుర్తించాలన్నారు.రాష్ట్ర హోంమంత్రి అనిత వస్త్ర అలంకరణ,ఆమె మేకప్ గురించి మాట్లాడడం మహిళలను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు.టిడిపి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా,పోలిట్ బ్యూరో సభ్యురాలిగా సమర్థవంతంగా పనిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారన్నారు.2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత ఆమెకు హోంమంత్రి బాధ్యతలు అప్పగించడం అనిత పనితీరుకి నిదర్శనన్నారు.రాష్ట్ర హోం మంత్రిగా చక్కని పనితీరును కనబరుస్తూ రాష్ట్రంలో నేరాల నియంత్రణపై దృష్టి సారించారన్నారు.గంజాయి,డ్రగ్స్,మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతూ శభాష్ అనిపించుకుంటున్నారన్నారు.ఇటువంటి మహిళా నేతపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.వైసీపీ నేతలు చందమామలో మచ్చలను వెతుకుతున్నారని,ప్రజలు అందులో వెలుతురును చూస్తున్నారని వెల్లడించారు.2029లో తాము అధికారంలోకి వస్తే అని వైసిపి నేతలు ప్రగల్బాలు పలుకుతున్నారని,2029లో కాదుకదా 2039,2049లో సైతం వారికి అధికారం భ్రమే అని ఎద్దేవా చేశారు.వైసిపి నేతలు ఇప్పటికైనా తమ తీరును మార్చుకోవాలని,మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# వెలుగు సంస్థ లోని దివ్యాంగులు,వృద్ధులకు..

## విలేజ్ రెస్టారెంట్ యజమాన్యులు తులసిరాం ఆధ్వర్యంలో..

### తన శ్రేయోభిలాషి అయిన స్నేహిత జన్మదిన వేడుక సందర్భంగా..

### అన్నదాన కార్యక్రమం ....






మదనపల్లి ,(కింగ్ )
అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలోని దివ్యాంగులు,వృద్ధులకు తులసి రాం తన శ్రేయోభిలాషి అయిన స్నేహిత జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మదనపల్లికి సమీపంలోని పుంగనూరు రోడ్ నందు గల విలేజ్ రెస్టారెంట్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా వెలుగు సెక్రటరీ యం . ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు,వృద్ధులు,సిబ్బందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేసి అందరు కలిసి స్నేహితకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తులసి రాం మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి అయిన స్నేహిత జన్మదినంను మీ అందరి మధ్యలో జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని, ప్రతి సంవత్సరం వెలుగు సంస్థలో భోజనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత జన్మదిన వేడుక సందర్భంగా మా అందరికి భోజనాలు ఏర్పాటు చేసిన తులసి రాంకి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. యం. ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు సిబ్బంది తులసి రాంకి శాలువాతో సత్కరించి , మొమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ఈసీ మెంబెర్ యం. సుజాత, సోషల్ వర్కర్ యం. గీత, వార్డెన్ యం. స్వీటీ, సిబ్బంది, దివ్యాంగులు, వృద్ధులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమి ప్రభుత్వ విజయోత్సవ సమావేశం

బి.కొత్తకోట ,(కింగ్ )
తంబళ్లపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అధ్యక్షతన ఎన్డీఏ కూటమి ప్రభుతం సంక్షేమం అభివృద్ధి విజయోత్సవ సమావేశం బి.కొత్తకోటలోని పిటియం రోడ్డు రాజా కన్వర్షన్ హాల్ నందు ఘనంగా సమావేశాన్ని నిర్వహించారు.





కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో అరాచకం దౌర్జన్యాలు పాలన జరిపారని అయితే ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా సాగాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు. తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే శ్రీ జి. శంకర్ యాదవ్, అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు , బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ చల్లపల్లి నరసింహారెడ్డి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ గారు, ములకలచెరువు మండల అధ్యక్షులు పాలగిరి సిద్దా , పెద్ద మండ్యం మండల అధ్యక్షుడు జి వెంకటరమణ గారు,బి.కొత్తకోట మండల అధ్యక్షులు నారాయణస్వామిరెడ్డి , బి.కొత్తకోట పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ , పీటీఎం మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, పెద్దమండ్యం మండల టీడీపీ అధ్యక్షులు జిట్టా వెంకటరమణ, తంబళ్లపల్లె మండల అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి , కురబలకోట మండల అధ్యక్షులు వై.జి. రమణ. మాజీ సర్పంచ్ కుడుము శ్రీనివాసులు. రాజంపేట పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి మొటుకు శివ. మండల ప్రధాన కార్యదర్శి దేవరిఇంటి కుమార్. చాకన రాజా కుడుము శరత్. ఎండి మస్తాన్. మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. సుధాకర్ రెడ్డి. సమీవుల్లా. శ్రీనాథ్ నాయుడు. సురేంద్ర. బిజెపి నాయకులు మేడ ముకుంద బాబు. మురళి. పిటియం మస్తాన్. చింతకాయల వినోద్. మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, పాలకవర్గ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# జనసేన జాయినింగ్స్ కమిటీ సభ్యులు గా ఆరణి మదన్

తిరుపతి,(కింగ్ )
జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీ సభ్యులు గా ఆరణి మదన్ ను పార్టీ అధిష్టానం నియమించింది. రాయలసీమ నుంచి జాయినింగ్స్ కమిటీ లో మదన్ తో పాటు డాక్టర్ హరిప్రసాద్, టీసీ వరుణ్ లకు అవకాశం కల్పించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడిగా పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న మదన్ కు ప్రస్తుతం కీలకమైన జాయినింగ్స్ కమిటీ సభ్యులు గా నియమించడం పట్ల జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తనకు జాయినింగ్స్ కమిటీ లో అవకాశం కల్పించిన పవన్ కళ్యాణ్ కు ఆరణి మదన్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంకు తటస్థులు, సామాజికవేత్తలు, ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతలను






ఆకర్షించేందుకు జాయినింగ్స్ కమిటీ పని చేస్తుందని ఆరణి మదన్ తెలిపారు. త్వరలో పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కమిటీతో సమావేశం నిర్వహించి పార్టీలోకి ఇతరులను తీసుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేస్తారని ఆయన చెప్పారు.

# కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో..

## మాజీ రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడుకు.

## వైభవంగా సన్మాన కార్యక్రమం..




మదనపల్లి ,(కింగ్ )
కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ఏపీ మాజీ రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడుకు వైభవంగా సన్మానం చేశారు. కంచర్ల శ్రీనివాసులు నాయుడుకు ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం పట్టణంలోని బుగ్గకాలువ లోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో వేడుకగా జరిగింది.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీనివాసులు నాయుడుని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ గతంలో దేశ రక్షణలో,ప్రస్తుతం సమాజ సేవలో శ్రీనివాసులు నాయుడు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నట్లు తెలిపారు.మాజీ సైనికుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా మాజీ సైనికులకు అండగా నిలిచారని,వారి పక్షాన అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు.అదేవిధంగా మదనపల్లిలో హిందూ స్మశాన వాటిక పరిరక్షణకు ఆయన తనదైన కృషి చేశారన్నారు.అందరినీ ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం కలిగిన శ్రీనివాసులు నాయుడు మాజీ రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు.రక్షణ దళాలలో పనిచేసిన మాజీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆయన అంకితభావంతో పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కంచర్ల చింటూ,మాజీ వార్డు మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ ప్రత్యూష

రామసముద్రం ,(కింగ్ )
డయేరియా పై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రామసముద్రం పీహెచ్ సి వైద్యాధికారి ప్రత్యూష తెలిపారు. మంగళవారం రామసముద్రంలో డయేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి 31వరకు డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే జులై 1నుండి 31 వరకు అమలు దశ ఉంటుందన్నారు. డయేరియాతో ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గింపే ప్రధాన లక్ష్యంగా అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.




రోజుకు 3 లేదా 4 సార్లు పలుచగా నీళ్లు మాదిరిగా విరోచనాలు అయితే దానిని "అతిసారా వ్యాధిగా గుర్తించాలన్నారు. అతిసారా వల్ల సంభవించే మరణాలను ఓ. ఆర్ ఎస్ మరియు జింక్ చికిత్స తో పాటుగా సరిపడా పౌష్టికాహారం తీసుకోవడంతో నివారించవచ్చున్నారు. ఆశాకార్యకర్తలు ఇంటింటా వెళ్లి వలస వెళ్లే వారిని, చాపలు పట్టే వారిని, ఇటుక బట్టీల దగ్గర ఉండే వారిని, నదీ పరీవాహక ప్రాంతాలలో నివసించే వారు, పట్టణ మురికి వాడల్లో నివసించే వారిని, భవన నిర్మాణల దగ్గర, రోడ్డు విస్తరణ పనుల దగ్గర నివాసం ఉన్నవారిని, వరద ముప్పు ప్రాంతాల్లో ఉండే వారిని, తొందరగా వ్యాధులకు గురి అయ్యే వర్గాల వారిని గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు

బి. కొత్తకోట ,(కింగ్ )
బి. కొత్తకోట స్థానిక పిటియంలోని రాజా కన్వెన్షన్ హాల్ నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రసాద్ బాబు. నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ నాయకులు బిఎల్ఎ లు పార్టీ శ్రేణులు



పాల్గొన్నారు. అదేవిధంగా బి.కొత్తకోటలోని బీసీ కాలనీ నందు బాపట్ల జిల్లా రేపల్లె వాసి బిసి కులానికి చెందిన అమర్నాథ్ గౌడ్ గత ప్రభుత్వంలో తన అక్కను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని వైసిపి నాయకుడిని అడిగినందుకు దారుణంగా అతనిపై పెట్రోల్ పోసి కాల్చివేసి నేటికీ మూడు సంవత్సరములు అయిన సందర్భంగా అతనికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్. రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ తోపాటు కూటమి నాయకులు కలిసి నివాళులు అర్పించారు.




# వివాహిత ఆత్మహత్యాయత్నం



రామసముద్రం ,(కింగ్ )
రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధికి చెందిన వివాహిత మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బజారు వీధికి చెందిన జగదీష్ భార్య కవిత (28) ఇంట్లో ఉన్న మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబీకులు కవితను రామసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. డాక్టర్ల సిఫార్సు మేరకు మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ లో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆత్మహత్య దానికి కారణాలు తెలియరాలేదు.

# తిరుపతి విమానాశ్రయంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు అఖండ ఘన స్వాగతం

## అభిమానులు, జన సైనికులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించారు

తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )
ఢిల్లీలో జరిగిన జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేన ప్రస్థానం జాతీయ సమైక్యత కోసం కార్యక్రమంలో పాల్గొని అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అరుదైన గౌరవం పొందారు. జనసేన పార్టీ రాష్ట్ర జాయనింగ్స్ కమిటీ సభ్యుడిగా పదవీ భాధ్యతలు చేపట్టి తిరుపతికి తిరిగి వచ్చిన సందర్భంగా విమాశ్రయానికి భారీగా అభిమానులు కార్యకర్తలు జన సైనికులు ప్రముఖులు ప్రజా ప్రతినిధులు భారీగా తరలి వచ్చిఅఖండ ఘన స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించారు సత్కరించారు. ఢిల్లీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "సేన ప్రస్థానం.. జాతీయ సమైక్యత కోసం" కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటించిన జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్స్ కమిటీలో సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ గ్రాూజ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ గారిని నియమించారు. జాయినింగ్స్ కమిటీ సభ్యుడిగా నియమితులైన అనంతరం ఢిల్లీ నుంచి తిరిగి తిరుపతికి చేరుకున్న డా. పసుపులేటి హరిప్రసాద్ గారికి తిరుపతి విమానాశ్రయంలో జనసేన నాయకులు, జనసైనికులు ఘన స్వాగతం పలికారు.














ఈ సందర్భంగా నాయకులు డా. హరిప్రసాద్ గారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ బేజవాడ దినేష్, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ చిరివేలు గంగాధర్, తిరుపతి నగర నాయకులు శ్రీ భరత్, శ్రీ లోహిత్ తదితరులు విమానాశ్రయంలో హరిప్రసాద్ గారికి స్వాగతం పలికి, జాయినింగ్స్ కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

జనసేన పార్టీ సంస్థాగత బలోపేతం, విస్తరణలో డా. పసుపులేటి హరిప్రసాద్ గారి అనుభవం, నాయకత్వం కీలకంగా నిలుస్తాయని పార్టీ నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించి, పార్టీ విస్తరణకు జాయినింగ్స్ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందనే విశ్వాసాన్ని జనసేన శ్రేణులు వ్యక్తం చేశాయి.

# ఘనంగా శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం



రామసముద్రం ,(కింగ్ )
రామసముద్రం మండలం మినికి గ్రామంలో కొలువైన శ్రీ కల్యాణ వెంకటరమణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజున కళశారాధనం హోమం, బలిహరణ, మహామంగళ హారతి కనులు పండువగా నిర్వహించారు.స్వామి వారికి ఉదయం అభిషేకాలు అర్చనలు నిర్వహించారు స్వామి వారిని పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు స్వామి దర్శనం కల్పించారు.రాత్రి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవం తిలకించడానికి మినికి గ్రామం నుంచే కాక చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు.

# పస్పులలో ఘనంగా లింగమయ్య జాతర..

మక్తల్, ,(కింగ్ )
మండలంలోని పస్పుల గ్రామంలో మంగళవారం లింగమయ్య జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిష్ణ నది నుంచి తీసుకువచ్చిన జలాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయం వద్ద ఉన్న బావిలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం గ్రామంలోని పోలమవ్వ ఆలయం వద్ద పూజలు చేపట్టి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి నర్సింహులు, ఉప సర్పంచ్ హోటల్ రవి, మాజీ సర్పంచ్ దత్తప్ప, వరారెడ్డి, వార్డు మెంబర్ చింతకాయల ఆంజనేయులు, శివ కుమార్, లింగప్ప, పస్పుల రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పార్వతి సంగమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం..

బి.కొత్తకోట ,(కింగ్ )
పెద్దతిప్ప సముద్రం మండలంలోని టి. సదుం గ్రామ పంచాయతీకి చెందిన చెన్నారాయునపల్లి సమీపాన పాపాగ్ని మరియు కుశవతి నది సంగమం నందు వెలిసిన శివపంచాయతీ క్షేత్రములో వైభవంగా పిటిఎం శివాలయం నిర్వహకులు సనగరం పట్టాభి రామయ్య పూజలు నిర్వహించారు. ఆలయంలో మంగళవారం శ్రీ పరశురామ ప్రతిష్టత శ్రీ పార్వతి సమేత సంగమేశ్వర స్వామి జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణ మహోత్సవం శివలింగానికి పంచామృత అభిషేకం వివిధ పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ కుమార్ తోపాటు వేద పండితులు వైభవంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అదేవిధంగా ఈ పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.



# వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ దంపతులు

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు

రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ

జిల్లా టీడీపీ నాయకులు గంధం పల్లంరాజు

వాడపల్లి వెంకన్నధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరు వెంకటరాజు (గబ్బర్ సింగ్)

ఆలయ కార్య నిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు

ధర్మ కర్తల మండలి సభ్యులు సలాది నాగేశ్వరరావు ,తమన్న సాయి ప్రసాద్

## కేంద్ర పథకం ప్రసాదం స్కీమ్ కోసం ఎమ్మెల్యే సత్యానందరావు కృషి చేస్తున్నారు నా వంతుకూడా కృషి చేస్తా- రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు




ఆత్రేయపురం ,(కింగ్ )
రెండవ సారి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సానా సతీష్ బాబు దంపతులు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సానా సతీష్ సతీమణి ఏడు వారాల మొక్కు తీర్చుకోవడంతో నేడు దంపతులిద్దరూ అష్టోత్తర నామార్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ అధికారులు వేద పండితుల ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సానా సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అలాగే ఏదైతే ఎమ్మెల్యే సత్యానందరావు కేంద్ర పథకం అయిన ప్రసాదం స్కీమ్ కోసం కృషి చేస్తున్నారో, దాని కోసం నా వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తురాలు జారవిడిచిన బంగారు మంగళసూత్రం తిరిగి అందజేసిన వాడపల్లి ఆలయ అధికారులు...

ఆత్రేయపురం ,(కింగ్ )
కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రంగంపేట మండలం పెద్ద దొడ్డిగుంట గ్రామానికి చెందిన కడిం నుకరత్నం అనే భక్తురాలు శనివారం మాడ వీధుల్లో ప్రదక్షిణలు నిర్వహిస్తుండగా ఆమె బంగారు మంగళసూత్రం జారవిడిచారు. దీనిపై ఆమె ఆలయ సమాచార కేంద్రంలో ఫిర్యాదు చేశారు. ఆలయ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి మంగళసూత్రాన్ని గుర్తించి భద్రపరిచారు. అనంతరం ఈరోజు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు గారి చేతుల మీదుగా భక్తురాలు కడిం నుకరత్నంకు ఆమె మంగళసూత్రాన్ని తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా భక్తురాలు ఆలయ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.





"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."